క్లుప్తంగా

నేడు మంత్రి సురేష్ రాక

యర్రగొండపాలెం: రాష్ట్ర పురపాలక, పట్టణాభి వృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ శుక్రవారం యర్రగొండపాలెంలో పర్యటిస్తారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొప్పర్తి చిన్న ఓబులరెడ్డి తెలిపారు. ఈ సందర్భం గా బీఆర్ అంబేడ్కర్, బాబు జగ్జీవన్‌రాం ఆడిటో రియంలో నియోజకవర్గ స్థాయిలో ఏర్పాటు చేసిన 20 సంవత్సరాలు నిండిన అసైన్డ్‌మెంట్ భూములకు యాజమాన్య హక్కులు కల్పించి పట్టాలు పంపిణీ చేసే కార్యక్రమంలో మంత్రి పాల్గొంటారని ఆయన వివరించారు.

కొన్న వస్తువులకు రసీదు తప్పనిసరి

కంభం: వినియోగదారులు ఏదైనా వస్తువులు కొన్నప్పుడు రసీదు తీసుకుంటే కొన్న వస్తువులకు రక్షణ ఉంటుందని మండల విద్యాశాఖాధికారి కె.శర్వాణి అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం వినియోగదారుల హక్కు లపరిరక్షణ సంఘం ఆధ్వర్యంలో అవగా హన సదస్సు నిర్వహించారు. వస్తువుల కొనుగో లులో వినియోగదారులు తీసుకోవాల్సిన జాగ్రత్త లపై అవగాహన కల్పించారు. ప్రధానోపాధ్యా యురాలు అమూల్య, వినియోగదారుల సంఘం అధ్యక్షుడు నరసింహులు, ఉపాధ్యక్షుడు మురళీ కృష్ణ, కృష్ణమోహన్, కోశాధికారి బాదం సుబ్బా రావు, రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్ నారాయణ, కేశవ పాల్గొన్నారు.

అనుమలవీడులో ఇస్తేమా

రాచర్ల: మండలంలోని అనుమలవీడు మక్కా మసీదులో డిసెంబర్ 3వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గం టల వరకూ దీని ఇస్తేమా నిర్వహిస్తున్నట్లు మక్కా మసీదు హఫీజ్ సయ్యద్ అబ్దుల్ ఖాదర్ గురువారం తెలిపారు. దీని ఇస్తేమా వచ్చే ముస్లిం సోదరులకు మధ్యాహ్నం భోజనం వసతి ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దీని ఇస్తేమాకు ప్రతి ఒక్కరూ హాజరు కావాలని కోరారు.

బోధనలో వినూత్న పద్ధతులు పాటించాలి

యర్రగొండపాలెం: బోధనలో విద్యార్థులకు వినూత్న పద్ధతులు పాటించాలని ఎంఈవో పి.ఆంజనేయులు ఉపాధ్యాయులకు సూచిం చారు. గురువారం మండలంలోని అమానిగుడి పాడు ప్రాథమిక పాఠశాలల కాంప్లెక్స్ సమావే శాన్ని ఆయన తనిఖీ చేశారు. సూత్రాలు, నిర్వ చనాలతో విద్యార్థులకు ఆలోచనాత్మక అవగా హన కల్పించాలని, బోధన నైపుణ్యాలను సమీక రించుకునేందుకు కాంప్లెక్స్ సమావేశాలు ఎంత గానో ఉపయోగపడతాయన్నారు. పాఠశాలలోని సౌకర్యాలు, ఉపాధ్యాయుల హాజరు, సముదా యంలోని డిజిటల్ ప్రసారాలను ఆయన పరిశీ లించారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న కాంప్లెక్స్ సమావేశాన్ని ఎంఈ వో-2 మల్లూనాయక్ తనిఖీ చేశారు.

మొక్కజొన్న ఆరబోతలో మెళుకువలు పాటించాలి

తాళ్లూరు (ముండ్లమూరు): మొక్కజొన్న సాగు చేసిన రైతులు నూర్పిడి తర్వాత మెళుకువలు పాటించాలని ఏఓ ప్రసాదరావు తెలిపారు. మం డలంలోని కొత్తపాలెంలో గురువారం క్షేత్రపర్యట నలో భాగంగా మొక్కజొన్న కల్లాలను సందర్శిం చారు. ఈ సందర్భంగా రైతులకు ఆరబోతలో పలు సలహాలు, సూచనలు చేశారు. మొక్కజొన్నకు క్వింటాళ్లకు రూ.2,350 నుంచి రూ.2500 వరకు ధర ఉందన్నారు. ఎకరాకు 30 నుంచి 37 క్వింటాళ్ల దుగుబడి వస్తుందన్నారు.

అందుబాటులోకి స్త్రీ శక్తి భవనం

త్రిపురాంతకం: స్త్రీ శక్తి భవనం ప్రారంభించుకుని మహిళలకు అందుబాటులోకి రావడంతో సేవలు విస్తృతంగా అందుతాయని ఎంపీపీ కోట్ల సుబ్బా రెడ్డి పేర్కొన్నారు. త్రిపురాంతకంలో స్త్రీ శక్తి భవనం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవనం విషయాన్ని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ దృష్టికి తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు. ఆటంకాలను అధిగమించి పనులు వేగవంతంగా పూర్తి చేసుకున్నట్లు చెప్పారు. మహిళల సాధికారితకు ఇది దోహదం చేయనుం దని సుబ్బారెడ్డి పేర్కొన్నారు. ఎంపీడీఓ సాంబశి వరావు, వైఎస్సార్ కేపీ అధికారి లక్ష్మీరెడ్డి, సర్పం చ్ పొన్న వెంకటలక్ష్మి, కన్వీనర్ ఎస్.పోలిరెడ్డి, సొసైటీ అధ్యక్షుడు దగ్గుల గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉరుసు

పొదిలి రూరల్: మండలంలోని మాదాలవారి పాలెంలో శుక్రవారం నాసర్ మహమ్మద్ వలి గంధ మహోత్సవం నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఉరుసు సందర్భంగా దర్గాను ప్రత్యేకంగా అలంకరించారు. ఉదయం నుంచి ఉపవాసాం ఉన్న భక్తులు రాత్రికి జెండాలతో ఊరేగింపుగా దర్గాకు చేరుకుని నైవేద్యం సమరి ్పంచి మొక్కులు చెల్లిస్తారు. పొదిలి నుంచి ముస్లింలు గంధం తీసుకొస్తారు. రాత్రికి వైఎ స్సార్ సీపీ, టీడీపీ నేతల ఆధ్వర్యంలో విద్యుత్ ప్రభలపై సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిం చేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. శనివారం అన్న దానం చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. తిరునాళ్లలో ఎటువంటి అవాంఛనీయ సంఘట నలు చోటుచేసుకోకుండా పోలీసులు చర్యలు చేపట్టారు.

మార్కండేశ్వరస్వామికి అన్నాభిషేకం

మార్కాపురం టౌన్: కార్తీక మాసం ఆరుద్ర నక్షత్రం సందర్భంగా మార్కాపురం పట్టణం లోని మార్కండేశ్వరస్వామి దేవస్థానంలో గురువారం అన్నాభిషేకం నిర్వహించారు. అనంతరం స్వామివారిని ప్రత్యేకంగా అలంక రించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారికి పూజలు ప్రత్యేక చేశారు.

పేదలందరికీ సంక్షేమ పథకాలు


కంభం: యర్రబాలెంలో..


తాళ్లూరు: తురకపాలెంలో..


పుల్లల చెరువు: ఐటీవరంలో..

కంభం: అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని రాష్ట్రానికి మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాలని ఎంపీపీ చేగిరెడ్డి తులశమ్మ అన్నారు. గురువారం మండ లంలోని యర్రబాలెం సచివాలయం పరిధిలో రాష్ట్రానికి జగన్‌మోహన్‌రెడ్డి ఎందుకు ముఖ్యమం త్రి కావాలంటే అనే కార్యక్రమం నిర్వహించారు. సచివాలయం ఏర్పాటు చేసిన సంక్షేమ పథ కాలకు సంబంధించిన డిస్‌ప్లే బోర్డును అధి కారులు, ప్రజాప్రతినిధులు ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలో పార్టీ జెండాను ఆవిష్కరిం చారు. గ్రామంలో ప్రజల ఇంటి వద్దకు వెళ్లి సం క్షేమ పథకాలపై ఆరా తీశారు. సర్పంచ్‌లు మద్దు శ్రీనివాస్, నరాళ నాగార్జునరెడ్డి, పల్నాటి బోడయ్య, ఎంపీటీసీలు జమ్ములదిన్నె లక్ష్మీదేవి, రఫీ, ఆనంద్, మండల కన్వీనర్ గొంగటి చెన్నారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ డిష్ మున్నా, కోఆప్షన్ సభ్యుడు సలీం, వైఎస్సార్ సీపీ నాయకులు చేగి రెడ్డి ఓబుల్‌రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ నెమలిదిన్నె చెన్నారెడ్డి, మామిళ్ల పుల్లయ్య, ఆదినారాయణ, చిన్నపోలయ్య, లాయర్ శ్రీనివాసులరెడ్డి పాల్గొన్నారు.

యర్రగొండపాలెం: జగనన్న పాలనలో అన్ని వర్గా లకు మేలు జరిగిందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ కె.ఓబులరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని కొలుకుల గ్రామ సచి వాలయ పరిధిలో జరిగిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. నవరత్నాలు పథకం ద్వారా అర్హత ఉన్న ప్రతి ఇంటికి లబ్ధి చేకూరే విధంగా చర్య తీసుకున్నారని, తిరిగి జగ నన్నను సీఎంగా చేసుకోవాల్సిన బాధ్యత తమ అందరిపై ఉందన్నారు. సచివాలయం పరిధిలో లబ్ధి పొందిన అభివృద్ధి, సంక్షేమం డిస్‌ప్లే బోర్డు లను ఎంపీపీ దొంతా కిరణ్‌గౌడ్ ప్రారంభించారు. అనంతరం పార్టీ జెండాను జెడ్పీటీసీ చేదూరి విజ యభాస్కర్ ఆవిష్కరించారు. గడప గడపకు వెళ్లి సంక్షేమం, అభివృద్ధిపై ప్రచారం చేశారు. రాత్రి ఎంపీటీసీ దావిద్ ఇంట్లో పల్లెనిద్ర చేశారు. సచివా లయాల మండల కన్వీనర్ సయ్యద్ జబీవుల్లా, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు పి.రాములునాయక్ పాల్గొన్నారు.

రాచర్ల: పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగుతోందని, అలాంటి పాలన రావాలంటే జగ నన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాలని ఎం పీపీ షేక్ ఖాశింబీ అన్నారు. మండలంలోని సత్య వోలు సచివాలయంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం గురువారం సాయంత్రం నిర్వహిం చారు. తొలుత సత్యవోలు సచివాలయం పరి ధిలోని జరిగిన సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఎంపీపీ ఖాశింబీ, జెడ్పీటీసీ పగడాల దేవి, శ్రీరం గం ఆవిష్కరించారు. జేఏసీ మండల కన్వీనర్ బెల్లం నాగిరెడ్డి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ యేలం మురళీకృష్ణ, వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు సూర పాండురంగారెడ్డి, పంచాయతీ శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.


నాగెళ్లముదుపులో సంక్షేమ లబ్ధి బోర్డును ఆవిష్కరిస్తున్న ఎంపీపీ, ఎంపీడీఓ

దొనకొండ: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలనలో పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నారని వైఎస్సార్ సీపీ జిల్లా యూత్ అధ్యక్షుడు గొంగటి శ్రీకాంత్ రెడ్డి అన్నారు. మండలంలోని రామాపు రంలో సర్పంచి గొంగటి మహేశ్వరరెడ్డి అధ్యక్ష తన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహిం చారు. అనంతరం అభివృద్ధి, సంక్షేమ పట్టిక బోర్డును ఆవిష్కరించారు. పార్టీ జెండాను ఆవి ష్కరించారు. జెడ్పీటీసీ మురికిపూడి సుధాకర్, మండల జేసీఎస్ కన్వీనర్ గుంటు పోలయ్య, ఎం ఎల్‌ఓ కాలూరు మార్టిన్, గ్రామ కార్యదర్శి నాగా ర్జున, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

పెద్దదోర్నాల: మండల పరిధిలోని కటకానిపల్లె సచివాలయం పరిధిలో గురువారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం జరిగింది. మండల పార్టీ అధ్య క్షుడు గంటా వెంకట రమణారెడ్డి ఆధ్వర్యంలో జరి గిన కార్యక్రమంలో భాగంగా సచివాలయంలో ప్రభుత్వ సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిం చారు. మైనారిటీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అబ్దుల్ మజీద్, దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్ దూదేకుల ఖాసింపీరా, సర్పంచ్ పిక్కిలి కోటిలిం గం, నలబోతుల వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ లాలూ, ఎంపీటీసీ పుష్పాళ భవిత, రామచం ద్రకోట సర్పంచ్ దర్శనం యోహాన్, బొల్లేపల్లి సీతయ్య, కటకానిపల్లె సచివాలయ కన్వీనర్లు బం డి రాజయ్య, దుగ్గెంపూడి వెంగళరెడ్డి, వెన్నా వెం కిరెడ్డి, బ్రహ్మం వెంకటేశ్వర్లు, సొసైటీ అధ్యక్షుడు వెన్నా కాశిరెడ్డి, మండల నాయకులు లాలు నాయక్, దూదేకుల రసూల్, వెన్నా బ్రహ్మానంద రెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ గుండారెడ్డి రమణారెడ్డి పాల్గొన్నారు. అనంతరం పల్లె నిద్ర చేశారు.

త్రిపురాంతకం: ప్రభుత్వ పథకాలతో ప్రజలను అభివృద్ధి సంక్షేమ పథంలో నడిపించిన ప్రజా నాయకుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అని మండల పార్టీ కన్వీనర్ ఎస్.పోలిరెడ్డి అన్నారు. మండలంలోని ఉమ్మడివరంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం జరిగింది. గ్రామ సచివా లయ కన్వీనర్ చల్లా యల్లారెడ్డి, సర్పంచ్ ఆదిరా మలు, బూసెయ్య, హనుమంతరావు, సరళ పాల్గొ న్నారు.

పుల్లలచెరువు: రానున్న ఎన్నికల్లో సంక్షేమ సారథి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి దీవించాలని మండల కన్వీనర్ బీవీ సుబ్బారెడ్డి అన్నారు. గురు వారం మండలంలోని ఐటీవరం సచివాలయం-2 పరిధిలో ఈవోఆర్డీ శరత్‌బాబు ఆధ్వర్యంలో సర్పం చ్ బుజ్జిబాయ్ అధ్యక్షతన రాష్ట్రానికి ముఖ్యమం త్రిగా జగనే ఎందుకు కావాలి కార్యక్రమం నిర్వహించారు. ప్రధాన కూడలిలో జెండాను ఆవి ష్కరించారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందచేసిన పథకాలను వివరిస్తూ జగ నన్నకు రాబోయో ఎన్నికల్లో పూర్తి మద్దతు ఇవ్వాలని కోరారు. ఎంపీపీ కందుల వెంకటయ్య, ఎంపీటీసీ రాములు, సచివాలయ మండల కన్వీనర్ వెంకటేశ్వర్లు, నాయకులు గద్దం సుబ్బయ్య, చరణ్, పున్నారెడ్డి, సచివాలయ నాసర్‌రెడ్డి, శ్రీకాం త్,రామయ్య, ఆశీర్వాదం పాల్గొన్నారు.

పెద్దారవీడు: రాష్ట్రంలో సంక్షేమం-అభివృద్ధి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి రెండు కళ్లు లాంటివని జెడ్పీటీసీ ఏర్వ చలమారెడ్డి అన్నారు. మండలంలో సానికవరం సచివాలయం పరిధిలో ఏపీకి జగనే ఎందుకు కావాలని కార్యక్రమం గురువారం నిర్వ హించారు. తొలుత దివంగత సీఎం డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించిన తర్వాత సంక్షేమ పథకాల పట్టిక, పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఎంపీపీ బెజవాడ పెద్ద గురవయ్య, వైస్ ఎంపీపీ పోటు కుమారి, సర్పం చ్‌లు మూల వెంకట రమణారెడ్డి, పొందుగుల వెం కటరెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ ఏర్వ వెం కటేశ్వరరెడ్డి, సోషల్ మీడియా మండల, నియోజ కవర్గ కన్వీనర్లు సొంటి నాగార్జునరెడ్డి, ఒద్దుల లక్ష్మీ రెడ్డి, పార్టీ నాయకులు పోటు రంగయ్య, వల్లెల ఈశ్వర్‌రెడ్డి, మెట్టు భాస్కరరెడ్డి పాల్గొన్నారు.

తాళ్లూరు (ముండ్లమూరు): పేదల సంక్షేమ రథ సారథి జగనన్న మన రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా కావాలని జెడ్పీటీసీ మారం వెంకటరెడ్డి అన్నారు. మండలంలోని తురకపాలెంలో గురువారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. వైఎ స్సార్ సీపీ మండల అధ్యక్షుడు తూము వెంకట సుబ్బారెడ్డి, మన్నేపల్లి సొసైటీ అధ్యక్షుడు కుమ్మిత జయరామిరెడ్డి, కో ఆప్షన్ సభ్యుడు కరిముల్లా, సర్పంచ్‌లు వలి, సుమలతా శ్రీకాంత్‌రెడ్డి, బ్రహ్మా రెడ్డి, మాజీ సొసైటీ అధ్యక్షుడు పులి ప్రసాదరెడ్డి, ఎంపీడీఓ యుగకీర్తి పాల్గొన్నారు.

దర్శి: రాష్ట్ర అభివృద్ధి జగన్‌తోనే సాధ్యమని వైఎ స్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ వెన్నపూస వెంకటరెడ్డి పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌కి జగన్ ఎం దుకు కావాలి కార్యక్రమం మండలంలోని కొత్తప ల్లిలో గురువారం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నవరత్నాలతో పాటు రైతులు, విద్యార్థులు, చేతి వృత్తుల వారు, బీసీ,ఎస్సీల అభివృద్ధి కోసం నిరం తరం శ్రమిస్తున్నారన్నారు. అనంతరం పార్టీ పతా కాన్ని, అభివృద్ధి బోర్డును ఆవిష్కరించారు. గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ కుమ్మిత అంజిరెడ్డి, ఎంపీపీ సుధా అచ్చయ్య, గ్రామ సర్పంచ్ రాము, సొసైటీ అధ్యక్షుడు వేమిరెడ్డి చెన్నారెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ షకీలాఅమీన్‌బాషా పాల్గొన్నారు.

కొనకనమిట్ల: మండలంలోని కాట్రగుంట సచివా లయ పరిధిలో ప్రజలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా రూ.15 కోట్ల లబ్ధి చేకూరిందని ఎంపీపీ మోరబో యిన మురళీకృష్ణయాదవ్, జెడ్పీటీసీ అక్కిదాసరి ఏడుకొండలు పేర్కొన్నారు. గురువారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా సచివా లయం వద్ద సంక్షేమ లబ్ధి బోర్డులను, అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నోడల్ అధికారి జనార్దన్, సర్పంచ్ గొంగటి మిరి యమ్మ, వైస్ ఎంపీపీ గొంగటి జెనీఫా, జేసీఎస్ కన్వీనర్ సూరవరపు పెదవెంకటరెడ్డి, మండల పార్టీ కన్వీనర్ మోరా శంకర్‌రెడ్డి, వైస్ సర్పంచ్ పెం డెం కొండయ్య, గ్రామ పార్టీ కన్వీర్ గంగిరెడ్డి వెం కటేశ్వరరెడ్డి, సచివాలయ కన్వీనర్లు కందెర పెద్దన్న, రాజాల వెంకటేశ్వరరెడ్డి, సానికొమ్ము రవీంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ గోనుగుంట బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

తర్లుపాడు: మండలంలోని నాగేళ్లముడుపులో సర్పంచ్ బాల సుబ్బమ్మ, వైస్ ఎంపీపీ కందుల సుజాత, జేసీఎస్ కన్వీనర్ రామాంజనేయరెడ్డి ఆధ్వర్యంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా ఎంపీపీ భూ లక్ష్మీ రామసుబ్బారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మురారి హాజరయ్యారు. సంక్షేమ లబ్ధిని వివరిం చిన అనంతరం బీసీ కాలనీలో పార్టీ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు బాలగురవారెడ్డి, వైస్ సర్పంచ్ వెంక టేశ్వర్లు, పార్టీ నాయకులు అంజయ్య, మేకల వెం కటరెడ్డి, బాలవెంకటేశ్వర్లు, సోమయ్య, వెంకటనా రాయణ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కేపీ ఇంట శుభకార్యానికి ప్రముఖుల హాజరు


భావనను ఆశీర్వదిస్తున్న మంత్రి ఆదిమూలపు సురేష్, పక్కన ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి

మార్కాపురం: మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జు నరెడ్డి ఇంట్లో గురువారం నిర్వహించిన శుభకా ర్యానికి మంత్రి ఆదిమూలపు సురేష్, ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ బూచే పల్లి వెంకాయమ్మ, ఎమ్మెల్యేలు టీజేఆర్ సుధాకర్ బాబు, బుర్రా మధుసూదన్‌యాదవ్, మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి తదితర ప్రము ఖులు హాజరయ్యారు. ఎమ్మెల్యే కేపీ కుమార్తె భావనను ఆశీర్వదించారు. అతిథులకు ఎమ్మెల్యే కేపీ, ఆయన తండ్రి మాజీ ఎమ్మెల్యే కొండారెడ్డి, ఉడుముల శ్రీనివాసులరెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బాలమురళీకృష్ణ, వైస్ చైర్మన్లు షేక్ ఇస్మాయిల్, అంజమ్మ శ్రీనివాసులు, పార్టీ ప్రధాన కార్యదర్శి పత్తి రవిచంద్ర, బొగ్గరపు శేషయ్య ఘనస్వాగతం పలికారు. సబ్‌కలెక్టర్ సేథు మాదవన్, మార్కాపురం, దర్శి డీఎస్పీలు వీరరాఘ వరెడ్డి, అశోక్‌రెడ్డి, సీఐ భీమానాయక్, డివిజన్‌లోని పలువురు ఎస్సైలు, తహసీల్దార్లు ఎంపీడీఓలు హాజరై ఎమ్మెల్యే కుమార్తెను దీవించారు. కార్య క్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి మీర్జా షంషేర్ ఆలీ బేగ్, ఎంపీపీలు అరుణాచెంచిరెడ్డి, భూలక్ష్మీ రామసుబ్బారెడ్డి, మురళీకృష్ణ యాదవ్, ఏఎంసీ చైర్మన్ గొలమారి శ్రీనివాసరెడ్డి, మాజీ చైర్మన్లు గుం టక సుబ్బారెడ్డి, డీవీ కృష్ణారెడ్డి, చెన్నకేశవస్వామి దేవస్థానం చైర్మన్ పెనుగొండ కేశవరావు, డాక్టర్ పోతుల సమర్ కుమార్, జెడ్పీటీసీ సభ్యులు నారు బాపన్‌రెడ్డి, పొదిలికి చెందిన నూర్జహాన్, చెన్నారెడ్డి, సుబ్బారెడ్డి, జి.శ్రీనివాసులు పాల్గొన్నారు.

రెండు గ్రామాల్లో వికసిత్ భారత్ సంకల్పయాత్ర


ర్యాలీ చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు


ముండ్లమూరు: బొప్పూడివారిపాలెంలో..

అర్థవీడు (కంభం): మండలంలోని బొల్లుపల్లి, పాపినే నిపల్లి పంచాయతీ పరిధిలో గురువారం వికసిత్ భారత్ సంకల్పయాత్ర నిర్వహించారు. ఎంపీడీఓ మాట్లాడుతూ అర్హత ఉండి కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందని వారు ఉంటే అధికారులను సంప్ర దించి దరఖాస్తు చేసుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. మహాత్మాగాంధీ, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళుల ర్పించారు. ప్రధానమంత్రి ప్రసంగాన్ని ప్రజలకు వినిపించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. సర్పంచ్‌లు మార్తమ్మ, అచ్చమ్మ, ఎంపీటీసీలు చంద్రశేఖర్‌రెడ్డి, వెంకట సుబ్బమ్మ, మండల విద్యాశాఖాధికారి లక్ష్మినా యక్ పాల్గొన్నారు.

ముండ్లమూరు: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథ కాలపై ప్రజలకు అవగాహన కల్పించి వాటిని ప్రజ లకు చేరువ చేయాలని ఎంపీడీఓ హనుమంతరావు తెలిపారు. మండలంలోని వేముల, బొప్పూడివారి పాలెం గ్రామాల్లో వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హతగల ప్రతి పేదవా డికి పథకాలు అందేలా చూడాలన్నారు. ఉజ్వల పథకం ద్వారా రేషన్‌కార్డు ఉన్న వారికి ఉచితంగా గ్యాస్ కనెక్షన్ అందజేయనున్నట్లు పేర్కొన్నారు. అనం తరం పీఎంఎంవీవై కార్యక్రమంలో భాగంగా వైద్యా ధికారి మధుశంకర్ ఆధ్వర్యంలో వైద్యశిబిరం నిర్వ హించారు. అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో ఎంఈఓ సుబ్బారావు, ఏపీఎం హనుమంతరావు, పంచాయితీ కార్యదర్శి శ్రీనివాసరావు, డీఏ బ్రహ్మం, వీఏఏ తిప్పేస్వామి పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు అడ్డుకోవడం తగదు

తాళ్లూరు (ముండ్లమూరు): ప్రజలకు ఉపయోగపడే పనులను ఉద్దేశ్యపూర్వకంగా అడ్డుకోవడం తగదని ఎంపీడీఓ కె.యుగకీర్తి అన్నారు. మండలంలోని కొర్ర పాటివారిపాలెంలో గురువారం తహసీల్దార్ కేవీ ప్రసాద్, ఎస్ఐ వైవీ రమణయ్యతో కలిసి ఆమె పర్య టించారు. గ్రామంలో జలజీవన్ మిషన్ పథకం ద్వారా ట్యాంకు నిర్మాణం సందర్భంగా ఇరువర్గాల మధ్య గొడవలు చోటు చేసుకోవడంతో సమస్యను పరిష్కరించేందుకు వారు గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామానికి జల జీవన్ మిషన్ కార్యక్రమంలో ఇంటింటికీ కుళాయిలు ఏర్పాటు చేసుకునేందుకు అవకాశం వచ్చిందన్నారు. గ్రామంలో నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల వద్ద ట్యాంకు నిర్మాణానికి అనుమతులు ఇవ్వగా కొందరు గ్రామస్తులు అడ్డుకోవడం తగద న్నారు. గ్రామానికి చెందిన పాఠశాల స్థలదాత కుటుం బ సభ్యులు ఆ స్థలం తమదని అడ్డుకోవడం మంచి పద్ధతి కాదన్నారు. సుమారు 35 ఏళ్ల క్రితం పాఠశా లకు ఇచ్చిన స్థలం తమది అనడం సరికాదన్నారు. ఒకసారి ప్రభుత్వానికి అప్పజెప్పాక అందులో ప్రభుత్వం అభివృద్ధి పనులు చేసుకోవచ్చన్నారు. ఇరు వర్గాలతో మాట్లాడిన అనంతరం ట్యాంకు నిర్మాణం కోసం అనువైన స్థలాన్ని ఇచ్చేందుకు అడ్డుకున్న వారు ముందుకు రావడంతో వారం రోజులు గడువు ఇవ్వడం జరిగిందని అధికారులు తెలిపారు. స్థలం ఇవ్వని పక్షంలో ప్రభుత్వ పాఠశాల వద్దే ట్యాంకు నిర్మిస్తామని అధికారులు స్పష్టం చేశారు.


గ్రామస్తులతో మాట్లాడుతున్న అధికారులు

టీడీపీ నేతల ఓటీపీ విధానాన్ని అడ్డుకోండి

- సబ్‌కలెక్టర్‌ను కోరిన వైఎస్సార్ సీపీ నేతలు

మార్కాపురం: టీడీపీ నేతలు ఉచిత పథకాల పేరుతో ఇంటింటికీ వెళ్లి ఆధార్‌కార్డు వివరాలు అడుగుతూ ఓటీపీలు చెప్పమంటున్నారనీ ఈ విధానాన్ని ఆపాలని సబ్‌కలెక్టర్ సేథుమాదవన్‌ను వైఎస్సార్ సీపీ పట్టణాధ్యక్షుడు మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ ఇస్మాయి ల్‌తోపాటు వైఎస్సార్ సీపీ ఎలక్షన్ పీఓసీ(పోల్ ఆఫ్ కాంటాక్టు) ప్రతినిధి, పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి పత్తి రవిచంద్ర కోరారు. గురువారం సాయంత్రం సబ్‌కలెక్టర్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల నేతలతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎ స్సార్ సీపీ నేతలు మాట్లాడుతూ.. ఓటీపీ విధానాన్ని అడ్డుకోవాలని, ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకె ళ్లాలని విజ్ఞప్తి చేశారు. సబ్‌కలెక్టర్ మాట్లాడుతూ అన్నీ రాజకీయపార్టీల ప్రతినిధులు ఓటర్ల నమోదుపై దృష్టి సారించి సిబ్బందికి సహకరించాలని కోరారు. తహసీ ల్దార్ మంజునాథరెడ్డి, టీడీపీ నేత సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.


సబ్ కలెక్టర్‌తో సమావేశంలో పాల్గొన్న ఇస్మాయిల్, రవిచంద్ర

క్యాల్షియం ఎక్కువ ఉన్న ఆహారం తీసుకోవాలి

యర్రగొండపాలెం: ఫ్లోరోసిస్ వ్యాధి సోకకుండా క్యాల్షియం ఎక్కువగా ఉన్న పదార్థాలు తీసుకో వాలని జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ వి.అనిల్‌కు మార్ సూచించారు. గురువారం మండలంలోని మురారిపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫ్లోరోసిస్ వ్యాధికి సంబంధించిన సర్వే చేశారు. ఫ్లోరోసిస్ వ్యాధితో ఎముకలు, దంతాలు దెబ్బ తింటాయని, ఈ వ్యాధి రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి విద్యార్థులకు వివరించారు. కాచి చల్లార్చిన నీటిని, మినరల్ వాటర్ తాగా లని, క్యాల్షియం ఎక్కువగా ఉన్న పాలు, గుడ్లు, పెరుగు, రాగిజావ ఆహారంలో తీసుకోవాల న్నారు. వెంకటాద్రిపాలెం పీహెచ్‌సీ వైద్యాధికారి వి.కోటానాయక్, టెక్నీషియన్ అంజిరెడ్డి, ఎంపీ హెచ్‌ఈవో హృదయ రంజన్, హెల్త్ సూపర్‌వైజర్ పీసీహెచ్ వెంకటేశ్వర్లు, సిబ్బంది శివనాగమణి, పి.ఆవులయ్య, స్మైలీరాణి పాల్గొన్నారు.

పడిపూజకు జెడ్పీ చైర్‌పర్సన్ హాజరు

పొదిలి: స్థానిక అయ్యప్ప పీఠం ఆధ్వర్యంలో అయ్యప్పస్వామి ఆలయం వద్ద బుధవారం రాత్రి నిర్వహించిన పడిపూజ, హోమంలో ఆలయ నిర్మాణ దాత మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి సుబ్బారెడ్డి సతీమణి, జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకా యమ్మ, దర్శి మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద రెడ్డి పాల్గొన్నారు. వారికి కార్యక్రమ నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. ఆలయ పూజారి మురళి ప్రత్యేక పూజలు చేయించి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో గురుస్వాములు యక్కలి శేషగి రిరావు, అప్పల శంకర్, జి.చెన్నారెడ్డి, గంజి సుబ్బారావు, అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.


బూచేపల్లి వెంకాయమ్మ, శివప్రసాద్‌రెడ్డిని సత్కరిస్తున్న కార్యక్రమ నిర్వాహకులు

ఉచిత గ్యాస్ కనెక్షన్లు అందజేత


లబ్ధిదారులతో పీఎల్‌పీ యాదవ్

మార్కాపురం: మార్కాపురం పరిసర గ్రామాల్లో పీఎం ఉజ్వల యోజన కింద అర్హులైన వారికి ఉచిత గ్యాస్ కనెక్షన్లను అందించినట్లు వైఎస్సార్ సీపీ నేత, పీఎల్‌పీ గ్యాస్ ఏజెన్సీ అధినేత పీఎల్‌పీ యాదవ్ తెలిపారు. ఇప్పటి వరకు 70 మందికి ఉచిత గ్యాస్ కనెక్షన్లు, సిలిండర్స్, స్టవ్, రెగ్యులేటర్లు అందించినట్లు వివరిం చారు. గతంలో ప్రధానమంత్రి ఉజ్వల యోజన కింద గ్యాస్ కనెక్షన్ పొందిన వారు తమ కార్యాలయానికి డిసెంబరు 15వ తేదీలోగా వచ్చి వేలిముద్ర వేస్తేనే సిలిండర్లు సరఫరా చేస్తామని స్పష్టం చేశారు.

విద్యార్థులకు అభినందన

తర్లుపాడు: జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సంద ర్భంగా మండల స్థాయిలో నిర్వహించిన క్విజ్‌పోటీల్లో ప్రథమస్థానం పొందిన చెన్నారెడ్డిపల్లి జడ్పీ విద్యార్థు లను హెచ్‌ఎం శ్రీనివాసరావు గురువారం అభినందిం చారు. గెలుపొందినవారికి సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయులు పి.కోటిమోహన్‌ను హెచ్‌ఎం అభినందించారు. ఉపా ధ్యాయులు రవిశేఖర్, నరసింహారావు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పలు దైవకార్యక్రమాలకు హాజరైన జెడ్పీ చైర్‌పర్సన్ వెంకాయమ్మ

కురిచేడు: జిల్లా పరి షత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి మాజీ శాసనసభ్యుడు డాక్టర్ బూచేపల్లి శివ ప్రసాదరెడ్డిలు బుధ వారం రాత్రి స్థానికం గా నిర్వహించిన పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. షేక్ చిన్న కరిముల్లా కుమార్తెల ఓణీల కార్యక్రమానికి వచ్చిన వారు అనంతరం శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామిని దర్శించుకున్నారు. చిన్న కార్తీక్ ఇంటి వద్ద ఏర్పాటు చేసిన అయ్యప్పస్వాముల పడిపూజకు హాజరయ్యారు. అయ్యప్పస్వామి భజన పాటలు వెంకాయమ్మ పాడి అందరినీ భక్తిపారవశ్యంలో ఓలలాడిం చారు. అయ్యప్ప స్వాములు, చిన్నారులు, మహిళలతో ఆప్యాయంగా మాట్లా డారు. వారి వెంట జెడ్పీటీసీ నుసుం వెంకటనాగిరెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ కం డె గంగయ్య, కురిచేడు సొసైటీ ప్రెసిడెంట్ పోతిరెడ్డి నాగిరెడ్డి, ఎంపీటీసీ కానాల శివారెడ్డి, నాయకులు నారు శ్రీనివాసులరెడ్డి, బొరిగర్ల గోవిందు, ఎన్వీ నాగిరెడ్డి, గోగులమూడి లింగారెడ్డి, ఇందూరి వెంకటనర్సిరెడ్డి, నుసుం సుబ్బా రెడ్డి, అన్నెం శ్రీనివాసరెడ్డి, నుసుం ప్రతాపరెడ్డి, వీరగంథం కోటయ్య, పోకూరి సుబ్బారావు, గుంటక నాసరరెడ్డి, ఆసుపల్లి చెన్నారెడ్డి, భాస్కరరెడ్డి, మోటాటి పుల్లారెడ్డి, పెద్దిశెట్టి శ్రీను, నుసుం ఏడుకొండలురెడ్డి పాల్గొన్నారు.


భజన పాటలు పాడుతున్న బూచేపల్లి వెంకాయమ్మ

పట్టణాభివృద్ధికి ప్రాధాన్యత

- క్రమపద్ధతిలో మౌలిక వసతుల కల్పిస్తున్నాం
- మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ

మార్కాపురం టౌన్: మార్కాపురం మున్సిపాలిటీ అభి వృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాల మురళీకృష్ణ అన్నారు. గురు వారం మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం అమరజీవి పొట్టిశ్రీరాములు కౌన్సిల్ హాల్లో చైర్మన్ అధ్యక్షతన నిర్వహించారు. పట్టణంలో పారిశుధ్యం, నీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించామని, ముం దస్తు చర్యల్లో భాగంగా డీప్ బోర్లు వేస్తున్నామని తెలి పారు. గాంధీ బజారులోని పాత మున్సిపల్ స్కూ ల్‌ను తొలగించి షాపింగ్ కాంప్లెక్సు ఏర్పాటు చేయాలని కౌన్సిలర్ బుశ్శెట్టి నాగేశ్వరరావు కోరారు. పట్టణంలో ఆక్రమణలు తొలగించి వాహనదారులకు, ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని కౌన్సిలర్ కొం డయ్య విజ్ఞప్తి చేశారు. వర్షాకాలం కావడంతో ఫాగింగ్ ఎక్కువసార్లు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో కమిషనర్ గిరికుమార్, మున్సిపల్ డీఈ సుబానీ, మేనేజర్ శ్రీనివాసన్, ఆర్‌ఓ రంగారావు, కోఆప్షన్ మెంబర్లు, కౌన్సిలర్లు, అధికారులు తది తరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న చైర్మన్ బాలమురళీకృష్ణ